RNI No - APTEL/2022/81596

# జనోదయ

janodaya

కరీంనగర్ ఆదివారం 08.03.2026 సంపుటి : 03 సంచిక : 92 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Sunday 08.03.2026 Volume: 03 Issue 92Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



5లో..



### నేడు భారత్, న్యూజిలాండ్

# తుది పోరు

## టైటిల్‌పై కన్నేసిన ఇరు జట్లు

## టీ20 ప్రపంచ కప్ టోర్నీ

**అహ్మదాబాద్:** ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్‌లో కీలక సమరానికి రంగం సిద్ధమైంది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. నెల రోజుల నుంచి అభిమానులను అలరిస్తున్న పొట్టి ప్రపంచకప్‌లో ఫైనల్ ఫైట్‌కు సమయం ఆసన్నమైంది. మరికొన్ని గంటల వ్యవధిలో ఆతిథ్య భారత్, న్యూజిలాండ్ మధ్య తుది పోరు జరుగనుంది. 20 జట్ల సమాహారంతో మొదలైన వరల్డ్‌కప్ ఆఖరి అంకానికి చేరుకుంది. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో ముచ్చటగా మూడోసారి కప్‌ను ముద్దాడేందుకు సూర్యకుమార్‌యాదవ్ నేతృత్వంలోని టీమ్‌ఇండియా కల సాకారం చేసుకోవాలని చూస్తుంటే.. సుదీర్ఘ కాలంగా అందని ద్రాక్షగానే మారిన వరల్డ్‌కప్ టైటిల్ కోసం కివీస్ చకోర పక్షిలా వేచిచూస్తున్నది. ప్రపంచంలోని రెండు మేటి జట్ల మధ్య పోరు కోట్లాది మంది ఫ్యాన్స్‌ను అలరించడం ఖాయంగా కనిపిస్తుండగా, ఆఖరి పోరాటానికి భారత్, న్యూజిలాండ్ అస్త్రశస్త్రాలతో సిద్ధమయ్యాయి. మెగాటోర్నీలో దక్షిణాఫ్రికా చేతిలో ఓటమి మినహాయిస్తే ఎదురుపడ్డ ప్రత్యర్థినల్లా చిత్తుచేసిన టీమ్‌ఇండియా.. ఫైనల్లోనూ కివీస్ భరతం పట్టాలని చూస్తున్నది. పొట్టి ఫార్మాట్‌లో గత మూడేండ్లుగా తిరుగులేని ఆధిపత్యం చెలాయిస్తున్న భారత్ రికార్డు స్థాయిలో మూడోసారి టైటిల్ ఒడిసి పట్టుకునేందుకు తహతహలాడుతున్నది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఇప్పటి వరకు సిరీస్ కోల్పోని టీమ్‌ఇండియా అదే పంథాను కొనసాగించేందుకు అడుగులు వేస్తున్నది. అయితే కివీస్ రూపంలో బలమైన ప్రత్యర్థి ఉండటం టీమ్‌ఇండియాకు ఒకింత ప్రతికూలంగా కనిపిస్తున్నది. దీనికి తోడు 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ అభిమానుల కండ్ల ముందు కదలాడుతున్నది. రోహిత్‌శర్మ కెప్టెన్సీలో అపజయమెరుగని టీమ్‌ఇండియా టైటిల్ ఆశలపై ఆసీస్ నీళ్లు గుమ్మరించిన క్షణాలు ఫ్యాన్స్ మదిలో మెదులుతూనే ఉన్నాయి.

# అండగా ఉంటాం ఆయుధాలు వీడండి

అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. లొంగిపోతే ఆయనకు అవసరమైన అన్ని రకాల వైద్య చికిత్సలనూ ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. నక్సలైట్ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుభూతితో ఉందని చెప్పారు. వారిపై కేసుల తీవ్రతను పరిశీలించి వేటిని ఎత్తేయవచ్చో నిర్ణయించడానికి ఉన్నత స్థాయి కమిటీని వేస్తున్నట్లు ప్రకటించారు. మావోయిస్టు పార్టీకి చెందిన 130 మంది మావోయిస్టులు శనివారం ముఖ్యమంత్రి సమక్షంలో లొంగిపోయారు.

3లో..







### రాష్ట్ర కమిటీ మాయమైంది : డీజీపీ

మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అంతర్ధానమైందని, ఇంకా అందులో ఎవరు లేరని డీజీపీ శివధర్‌రెడ్డి ప్రకటించారు. ఉన్నత నాయకత్వం లొంగిపోయిన నేపథ్యంలో ఆయుధాలతో అడవుల్లో చెల్లాచెదరైన మావోయిస్టు దళ సభ్యులను వెతికి పట్టుకుని లొంగిపోవ డానికి తీసుకుని వచ్చామని చెప్పారు. శనివారం లొంగిపోయిన 130 మం దిలో 125 మంది ఛత్తీస్‌గఢ్ కు చెందిన వారని, తెలంగాణకు చెందిన వారు ఐదు గురని వివరించారు. రాష్ట్ర కమిటీ నాయకులు ముగ్గురు, రీజనల్ కమిటీ సభ్యుడు ఒకరు, డివిజన్ కమిటీ నాయకు లు పది మంది, ఏరియా కమిటీ సభ్యులు 46 మంది, 70 మంది దళ సభ్యులు ఉన్నారని వెల్లడించారు. పీఎల్‌జీఏ మొదటి బెటాలియన్‌కు చెందిన 42 మంది, తెలంగాణ కమిటీలోని 30 మంది, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలోని 32 మంది, సెంట్రల్ రీజనల్ కమాండ్ కంపెనీకి చెందిన 16 మంది, కేంద్ర కమిటీ సభ్యుల వ్యక్తిగత సిబ్బంది పదిమంది లొంగిపో యిన వారిలో ఉన్నారని శివధర్ రెడ్డి వివరించారు.

- పూర్తిగా ఉచిత వైద్య చికిత్స అందిస్తాం
- మిగిలిన మావోయిస్టులంతా జనంలోకి రావాలి
- లొంగిపోయిన వారికి ఇల్లు, ఆరోగ్య భద్రత కార్డు
- ఆత్మగౌరవంతో బతికే వాతావరణం కల్పిస్తాం
- కేసుల ఎత్తివేతపై ఉన్నతస్థాయి కమిటీ వేస్తాం
- తెలంగాణ పునర్నిర్మాణంలో భాగం కండి
- రాజకీయాల్లోకి వస్తే సంతోషం: రేవంత్‌రెడ్డి
- సీఎం ముందు 130 మంది నక్సల్స్ లొంగుబాటు

### హైదరాబాద్‌లో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ గుట్టురట్టు

3



4లో..

## కాళేశ్వరం కూలితే..

# ఈ నీళ్లెక్కడివి?

- సీఎం రేవంత్ చిల్లర మాటలు మానుకోవాలి
- ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగానే ఎండబెడ్తున్నరు
- బీఆర్ఎస్ నాయకులపై కక్షతో ప్రాజెక్టుపై కాంగ్రెస్ సర్కార్ కక్ష
- కాళేశ్వరం జలాలతోనే మూసీ శుద్ధికి ప్రణాళికలు
- బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు
- కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి వద్ద వరద కాలువ,గోపాల్‌రావుపల్లిలో ఎండిన పంట పొలాల పరిశీలన
- పాల్గొన్న మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్

# బెంగాల్‌లో రాష్ట్రపతి పర్యటన వివాదాస్పదం

### సీఎం కలవలేదని ముర్ము అసంతృప్తి

### రాష్ట్రపతిని అవమానించారు ప్రధాని మోదీ

**కోల్‌కతా, మార్చి 7:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం పశ్చిమ బెంగాల్‌లో జరిపిన పర్యటన వివాదాస్పదమయింది. తనను కలవడానికి ముఖ్యమంత్రిగానీ, ఇతర మంత్రులుగానీ రాలేదని రాష్ట్రపతి అసంతృప్తి వ్యక్తం చేయగా, ఆమె బీజేపీ వారు చెప్పినట్టు మాట్లాడుతున్నారని మమతా బెనర్జీ ఆరోపించారు. డార్జిలింగ్ జిల్లాలో ఏర్పాటు చేసిన 9వ అంతర్జాతీయ సంతాల్ సమ్మేళనాన్ని ప్రారంభించేందుకు ఆమె రాష్ట్రానికి వచ్చారు. అయితే ఇరుకుగా ఉందన్న కారణంతో చివరి నిమిషంలో సమావేశ స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మార్చివేసిందని రాష్ట్రపతి అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను ఆ స్థలాన్ని చూశానని, అక్కడ అయిదు లక్షల మంది కూర్చోవచ్చని చెప్పారు. 'ఇది చాలా విచారకరం' అని వ్యాఖ్యానించారు. సమావేశాన్ని బిధాన్‌నగర్ నుంచి గోసాయిపూర్‌కు మార్చడాన్ని తప్పుపట్టారు. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ ఇలాంటి పరిణామాలు గతంలో ఎప్పుడూ జరగలేదని అన్నారు. సిగ్గుచేటని విమర్శించారు. ప్రజాస్వామ్యం. గిరిజనుల సాధికారితపై విశ్వాసం ఉన్నవారు నిరాశ చెందారని వ్యాఖ్యానించారు. గిరిజన జాతికి చెందిన రాష్ట్రపతికి బాధ కలిగించడంపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని హద్దులను దాటిందని, రాష్ట్రపతిని అగౌరవ పరిచిందన్నారు. రాష్ట్రపతి ముర్ము వ్యాఖ్యలపై మమతా బెనర్జీ స్పందించారు. కోల్‌కతాలో ఆమె మాట్లాడుతూ బీజేపీ సలహాల మేరకు ఆమె మాట్లాడుతున్నారని అన్నారు. మణిపూర్, ఛత్తీస్‌గఢ్‌లలో గిరిజనులపై అత్యాచారాలు జరిగినా ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఆమెను ఆహ్వానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎవరూ వెళ్లలేదనడం సరికాదని చెప్పారు. "ఆ సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం లేదు. దానిని ఎవరు నిర్వహిస్తున్నారో, నిధులు ఎవరు ఇచ్చారో కూడా తెలియదు" అని మమత వ్యాఖ్యానించారు.



"సంవత్సరానికి ఒకసారి వస్తే వెంట నేనుంటా. కానీ పదేపదే వస్తున్నారు. ప్రతి సారీ ఎలా వెళ్లగలను? గాలిపటం ఎగురవేస్తుంటే మాంజా పట్టుకొని తిరుగుతున్నట్టు తిరగలేం కాదా" అని వ్యాఖ్యానించారు.

# క్లైమాక్స్‌కి ఫిరాయింపుల వ్యవహారం

### ముగిసిన ఎమ్మెల్యేల విచారణ

**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో గత ఏడాది కాలంగా ప్రకంపనలు సృష్టిస్తున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం ఇప్పుడు క్లైమాక్స్‌కి చేరుకుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం తుది విచారణను ముగించారు. సుప్రీ కోర్టు విధించిన గడువు నేటితో ముగియనుండటంతో, స్పీకర్ వెలువరించబోయే తీర్పుపై రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ప్రధానంగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మె ల్యే దానం నాగేందర్లపై దాఖలైన పిటిషన్లపై నేడు స్పీకర్ ఛాంబర్ లో కీలక విచారణ జరిగింది. ఈ నేప థ్యంలో పది మంది ఎమ్మెల్యేలను ప్రశ్నించారు స్పీకర్, అనంతరం 8 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చీట్ ఇచ్చారు. దానం, కడియం కేసులో తీర్పు రిజర్వ్ ఉం చారు. ఉభయ పక్షాల వాదనలు విన్న అనంతరం ఈ కేసులో కూడా విచారణ ముగిసినట్లు స్పీకర్ కార్యాల యం





# మహిళల రక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి




**●మహిళల శక్తిపై సంపూర్ణ విశ్వాసం**

**●సైబర్ నేరాలపై కఠిన చర్యలు**

**●సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 7:** మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . శనివారం జేఎన్‌టీయూలో స్టాండ్ విత్ హర్ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.మహిళలను శక్తితో పోలుస్తామని.. కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సీఎం తెలిపారు. మహిళలకు వేధింపులు.. పట్టణాలు, కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాలేదని.. సోషల్ మీడియాలో మహిళలు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 'మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల మన బాధ్యతల్ని నెరవేర్చాలి' అని సీఎం సూచించారు.మహిళల రక్షణ కోసం చట్టాలు చేస్తే బాధ్యత తీరిపోయిందని అనుకోవడం తప్పని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళలు అదానీ, అంబానీల స్థాయిలో విద్యుత్ రంగంలో పోటీ పడే అవకాశం ఇచ్చామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళల చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టింది తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. మహిళల శక్తి, నైపుణ్యంపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించు కోవాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపులను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అభివృద్ధికి అధికారులు చర్యలు చేపట్టాలి

**●విద్యా, వైద్యానికి ప్రాధాన్యత నివ్వాలి**

**●ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి**

**●ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**జనోదయ, హనుమకొండ, మార్చి 7:**

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ జిల్లాను అభివృద్ధిపథంలో అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఎంపీ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ( దిశా) సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో గత దిశా సమావేశంలో నిర్ణయించిన అంశాలపై తీసుకున్న చర్యలు, మహిళా శిశు సంక్షేమ, జిల్లా వైద్య ఆరోగ్య, విద్యా, వ్యవసాయ గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య, నీటిపారుదల, గనులు, భూగర్భ జల, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, జిల్లా ముఖ్య ప్రణాళిక తదితర శాఖలకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనులు, వాటి పురోగతి, చేపట్టాల్సిన చర్యలపై ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యా వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. పాఠశాలల్లో డ్రాపౌట్స్ పై దృష్టి సారించాలని, విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను గణనీయంగా పెంచాలన్నారు. హనుమకొండ జిల్లాను పదో తరగతి ఫలితాల్లో అగ్రస్థానంలో ఉంచాలనీ, విద్యార్థులకు పరీక్షలు పూర్తయ్యేంతవరకు స్నాక్స్ అందజేయాలన్నారు. పీఎం సూర్య ఘర్ సోలార్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పా టు చేసేందుకు చర్యలు చేపట్టాలని, వాటిని ఏర్పాటు చేయడం ద్వారా నిరంతరాయంగా సోలార్ విద్యుత్‌ను అందజేయవచ్చున్నారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో వైద్య ఆరోగ్య సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.వచ్చే దిశా సమావేశానికి అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులపై సమగ్ర వివరాలతో హాజరుకావాలని సూచించారు.



ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ...వరంగల్ చౌరస్తా ప్రాంతంలో డ్రైనేజి సమస్య పరిష్కరించాలని అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా, మౌలిక వసతులను కల్పిస్తూ మంచి ఫలితాలు సాధించే విధంగా కలెక్టర్, డీఈవో కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ... పాఠశాల స్థాయిలో హార్ట్ ఎటాక్‌లు వస్తున్న దృష్ట్యా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. మడికొండ డంపింగ్ యార్డ్ సమస్య తీవ్రంగా ఉందని, హసన్ పర్తి టౌన్‌లో తాగునీటి సమస్య ఉందని వాటికి పరిష్కార చర్యలు తీసుకోవాలని కలెక్టర్, సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... సమావేశంలో చర్చించిన అంశాలపై సమగ్ర నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పనుల పురోగతి కొరకు అధికారులంతా సమిష్టిగా పనిచేస్తూ ప్రగతి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీసీ యాక్ట్ అమలు చేయాలని నిరసన దీక్ష

జనోదయ, మందమర్రి మార్చి 7



రాష్ట్ర ప్రభుత్వం బీసీల సామాజిక రక్షణ భద్రతకై బిసి యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరసన దీక్ష చేపట్టారు.మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద నిర్వహించిన నిరసన దీక్ష కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ బీసీలలో అనేక కులాలు కుల వివక్షకు గురవుతున్నాయని, సంచార జాతులు, అర్ధ సంచార జాతుల కులాలు ఊరికి ఆమడ దూరంలో జీవిస్తున్న సందర్భాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న బీసీలపై వివక్ష కొనసాగుతుందన్నారు. దేశంలో, రాష్ట్రంలో అనేక సందర్భాలలో బీసీ మహిళలు అత్యాచారాలకు గురై హత్యకు గురై ఉన్న సందర్భాలున్నా యని, కొన్ని కులాలను వెలివేసిన సందర్భాలున్నాయ ని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం లో బీసీలపై అనేక దాడులు జరిగిన నేపథ్యంలో బీసీల సామాజిక రక్షణ భద్రతకై బీసీ యాక్ట్ ఎంతో అవసరం ఉందన్నారు. ఈనెల 16వ తేదీ నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీసీ యక్ట్ పై చట్టం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, కర్రే లచ్చన్న, వేముల అశోక్, రామగిరి రాజన్న చారి, చంద్రగిరి చంద్రమౌళి, పర్శ శ్రీనివాస్, ఆరెందుల రాజేశం, కంపరి వేణు గోపాల్, మురళి, శేఖర్, అంకం సతీష్‌లు పాల్గొన్నారు

# 5వ వార్డ్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక



జనోదయ : మందమర్రి మార్చి 7:

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డ్ అమరవాదిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం వార్డులో రోడ్లు శుభ్రం చేసి, డ్రైనేజీలలో పూడి కను తొలగించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దాముక శిరీష – రమేష్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




జనోదయ, మందమర్రి మార్చి 7:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రగతి ప్రణాళిక (99 రోజుల) కార్యక్రమములో భాగంగా శనివారం "అంతర్జాతీయ మహిళా దినోత్సవను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు, మెప్మా సిబ్బంది, కార్యాలయ మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ మారుతి ప్రసాద్, ఐకెపి టిఎంసి శ్రీధర్, కౌన్సిల్ సభ్యులు, మెప్మా సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో

# కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ గుట్టురట్టు

**టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు**

**హైదరాబాద్, మార్చి 07:** నగర ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతూ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను తయారు చేస్తున్న ఒక భారీ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లోని లాలాపేట పరిధిలో నిర్వహిస్తున్న ఒక గోడౌన్ పై టాస్క్ ఫోర్స్ సికింద్రాబాద్ జోన్, లాలాగూడ పోలీసులు సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు. సికింద్రాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ బృందానికి అందిన ముందస్తు సమాచారంతో, లాలాగూడ పోలీసులతో కలిసి లాలాపేటలోని 'జానీ అల్లం వెల్లుల్లి పేస్ట్' గోడౌన్ పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడిలో అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో, ప్రమాదకర రసాయనాలను ఉపయోగించి అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అల్లం, వెల్లుల్లి పేస్ట్ ఎక్కువ రోజులు నిల్వ ఉండాలని, రంగు మారకుండా ఉండటానికి నిందితులు ఎసిటిక్ యాసిడ్ వంటి రసాయనాలు కలుపుతున్నట్లు తేలింది. ఈ సోదాల్లో దాదాపు 1,915 కిలోల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్, 30 కిలోల ఎసిటిక్ యాసిడ్, పేస్ట్ తయారీకి ఉపయోగించే యంత్రాలు, ఇతర ముడి సరుకులు, ప్యాకింగ్ మెటీరియల్ ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో



ప్రధాన నిందితుడు నీలా వెంకటేశ్వర్లుతో పాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. మొత్తం నలుగురు నిందితులను తదుపరి విచారణ నిమిత్తం లాలాగూడ పోలీసులకు అప్పగించారు. నకిలీ బ్రాండ్ లేబుల్స్‌తో ప్యాకింగ్ చేసి నగరాల్లోని పలు కిరాణా దుకాణాలకు సరఫరా చేస్తున్నారని పోలీసులు తెలిపారు.

# మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిపోవాలి

**అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఏడుగురు కూడా..**

**శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం**

**త్వరగా లొంగిపోవాలి..**

**లొంగిపోయిన వారికి పునరావాసం**

**లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు కూడా అందజేస్తాం**

**ప్రత్యేకమైన ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తాం**

**సీఎం రేవంత్ రెడ్డి పిలుపు**

**సీఎం ఎదుట లొంగిపోయిన 130 మంది మావోయిస్టులు**

**హైదరాబాద్, మార్చి 7:** 130 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయి పోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల లొంగు బాటు



కు అధికారులు తీవ్ర కృషిచేశారు. పోలీసులు మావోయిస్టుల్లో నమ్మకం కల్పించారు. దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారు'..రాష్ట్ర స్థాయిలో మేం చేయగలిగిందంతా చేస్తాం. మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిపోవాలి. అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఏడుగురు కూడా.. త్వరగా లొంగిపోవాలి. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించాలని అమిత్ షా చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు కూడా అందజేస్తాం. ప్రత్యేకమైన ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తాం' అని అన్నారు.

# భారీగా మావోయిస్టుల లొంగుబాటు..

**31 ఏకే 47, ఆయుధాలు అప్పగింత**



**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారు . లొంగిపోయిన వారిలో మావోయిస్టు నేతలు దేవ్‌జీ , బడే చొక్కారావు గన్‌మెన్‌లు ఉన్నారు.శనివారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ రూంలో డీజీపీ శివధర్ రెడ్డి ఆధ్వర్యాన సీఎం సమక్షంలో లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం 130 మంది 124 తుపాకులతో లొంగిపోవడం విశేషం. వీటిలో 31 ఏకే 47 తుపాకులున్నాయి. ఈ సందర్భంగా నక్సల్స్ అప్పగించిన తుపాకులను సీఎం పరిశీలించారు. లొంగి పోయిన వారిలో 125 మంది చత్తీస్‌గఢ్, 4గురు తెలంగాణకు చెందిన అజ్ఞాతంలో ఉన్నవారు , ఒకరు ఏపీకి చెందిన వారని డీజీపీ వెల్లడించారు.





## కాళేశ్వరం కూలితే..

# ఈ నీళ్లెక్కడివి?

**సీఎం రేవంత్ చిల్లర మాటలు మానుకోవాలి**

**ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగానే ఎండబెడ్తున్నరు**

**బీఆర్ఎస్ నాయకులపై కక్షతో ప్రాజెక్టుపై కాంగ్రెస్ సర్కార్ కక్ష**

**కాళేశ్వరం జలాలతోనే మూసీ శుద్ధికి ప్రణాళికలు**

**బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు**

**కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి వద్ద వరద కాలువ,గోపాల్‌రావుపల్లిలో ఎండిన పంట పొలాల పరిశీలన**

**పాల్గొన్న మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్**

**జనోదయ:గంగాధర:**

కాళేశ్వరం కూలిందని చిల్లరమాటలు మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి.. వరద కాలువకు, ఇతర ప్రాజెక్టులలకు నీళ్లు ఎక్కడినుంచి వస్తున్నాయో చెప్పాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ టీ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. శనివారం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి వద్ద వరద కాలువను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు మోటర్ల ద్వారానే మిడ్ మానేరు, రంగనాయకసాగర్, పోచమ్మసాగర్, మ ల్లన్నసాగర్‌తోపాటు వరద కాలువను నింపుతున్నారని తెలిపారు. ఒకవైపు కాళేశ్వరం ప్రాజెక్టు 6, 8 ప్యాకేజీల నుంచి మోటర్ల ద్వారా నీటిని ఎత్తిపోస్తూనే మరోవైపు ప్రాజెక్టు కూలిపోయిందని కాళేశ్వరాన్ని వాడకుండానే దేశంలోనే అత్యధిక పంటలను పండిస్తున్నామని రేవంత్, కొందరు మంత్రులు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.'కాళేశ్వరం నీళ్లతో రిజర్వాయర్లు నింపుతున్నది నిజం. లక్షల ఎకరాల్లో పంటలు పండుతున్నది నిజం. అందుకే ఇవాళ వరద కాలువ దగ్గరికి వచ్చి రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు వివరించే ప్రయత్నం చేస్తున్నం' అని చెప్పారు. మేడిగడ్డకు సాధ్యమైనంత త్వరగా మరమ్మతులు చేయాలని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా బీఆర్ఎస్‌పై పగతో సీఎం రేవంత్ ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఫలితంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ ఇప్పటికైనా పిచ్చికూతలు మానుకొని మిగిలిన కాల్వలు తవ్వి ఆయకట్టును పెంచాలని హితవు పలికారు. తమ హయాంలోనే రూ.2,052 కోట్లు ఖర్చుచేసి ఎల్లంపల్లి ప్రాజెక్టును పూర్తి చేశామని గుర్తు చేశారు.కాంగ్రెస్ హయాంలో మిడ్ మానేరు పనులు కేవలం 25శాతం మాత్రమే జరిగాయని, తమ ప్రభుత్వ హయాంలోనే రూ.1,586 కోట్లు ఖర్చు చేసి, 90శాతం కాంక్రీట్, ఎర్త్ పనులు, వంద శాతం గేట్ల పనులు పూర్తి చేశామని స్పష్టం చేశారు. మరో రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం కింద వరద కాలువను సజీవంగా మార్చామని వివరించారు. ఆ తర్వాత మధురానగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు పుట్కం రవీంద్రనాథ్ ఠాగూర్, ఎడ్ల అనిల్ ఆధ్వర్యంలో కేసీఆర్ కప్ విజేతలకు బహుమతులు అందజేశారు. చొప్పదండి నియోజకవర్గంలోని 500మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా పార్టీలోకి ఆహ్వానించారు. రేవంత్ కర్ణుడు కాదని, కుంభకర్ణుడని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కర్ణుడు మాటతప్పని వాడని, తన కవచ కుండలాలను సైతం దానం చేసిన త్యాగధనుడని, కానీ సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం పేదల గుండెల మీద తన్నే దుర్మార్గుడని మండిపడ్డారు. ఖమ్మంలో పేదల ఇండ్లు కూలగొడుతుంటే ఆ విధ్వంసాన్ని చూసి బందోబస్తుకు వెళ్లిన ఒక ఎస్సై కన్నీళ్లు పెట్టుకున్న వీడియో చూసి దేశమంతా చలించినా, రేవంత్‌రెడ్డి మాత్రం వీసమెత్తు కూడా బాధపడలేదని విమర్శించారు.కట్టడం చేతగాని రేవంత్‌కు కూల్చే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. సకాలంలో చెరువులు నింపకపోవడం వల్ల గోపాల్‌రావుపల్లి, మల్కపేట గ్రామాల్లో 500 ఎకరాల్లో పంట దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, కరీంనగర్, జగిత్యాల జిల్లాల బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జీవీ రామకృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

---

# కంది లీలావతికి ఘన నివాళులు






**-సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కో-ఆర్డినేటర్ అడుప మహేష్**

**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) మార్చి 07**

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ సుందరయ్య నగర్ గ్రామానికి చెందిన కంది లీలావతి వయస్సు 53 సంవత్సరాలు అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందడం జరిగింది. ఈ మేరకు రాష్ట్ర సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ అడుప మహేష్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి దహన సంస్కరణలో పాల్గొన్నారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ.. కుటుంబంలో ఇటీవలే భర్త కోల్పోయారు. అనంతరం మానసికంగా చాలా ఇబ్బంది పడ్డారు. ఇట్టి విషయంలో వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకువెళ్లి కుటుంబంలో ఎవరికైనా ఉద్యోగం కల్పిస్తానని వారి కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు గ్రామ శాఖ యూత్ శాఖ మహిళా శాఖ పాల్గొన్నారు.

---

## గర్షకుర్తి సరస్వతి హైస్కూల్‌లో

# విద్యార్థుల అద్భుత రికార్డులు

**జనోదయ : గంగాధర:** గంగాధర మండలం, గర్షకుర్తి గ్రామంలోని సరస్వతి హైస్కూల్‌లో విద్యార్థులు ఘనమైన రికార్డ్ లు సాధించారు. పాఠశాల విద్యార్థులు అత్యంత వేగంగా జ్ఞాన పరీక్షల్లో భాగంగా సరికొత్త రికార్డులను సృష్టించారు.ఈ సందర్భంగా, ఎల్.కె.జి స్థాయి విద్యార్థులు దాది ఆయాన్స్ మరియు తడిగొప్పుల దియాన్సి, కేవలం 28 సెకన్లలో రాష్ట్రాలు మరియు వాటి రాజధానులను నచ్చిన క్రమంలో చెప్పగలగడం ద్వారా అద్భుత ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా, 6వ తరగతి విద్యార్థి మిట్టపెల్లి సాందీపకృష్ణ, 38 సెకన్లలో 118 ఎలిమెంట్స్ పీరియాడిక్ టేబుల్ నుండి చెప్పి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ నమోదు చేసు కున్నారు.విద్యార్థులను సత్కరించడానికి తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇ. ఈ. రాంప్రసాద్ అరుణ, సహ–కో ఆర్డినేటర్ మార్కులు, రికార్డు ధృవీకరణ పత్రాలు మరియు మెడల్స్ పంచారు. ఈ



సందర్భంగా, రిటైర్డ్ ప్రిన్సిపల్ లయన డా. బుర్ర మధు సూదన్ రెడ్డి, న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు .పాఠశాల ప్రిన్సిపల్ మిట్టపెల్లి మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు, ఉప సర్పంచ్ దాది లావణ్య హరీష్ మరియు పాఠశాల కరస్పాండెంట్ విట్టపెల్లి రాజశేఖర్ విద్యార్థుల ఘనతను అభినందించారు.

# తక్షణమే గ్యాస్ ధరలు తగ్గించాలి

**-కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రాజనాల శ్రీహరి**



**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) మార్చి 07**

కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ పై పెంచిన ధరలపై రాజనాల శ్రీహరి మాట్లాడుతూ.. 2014 లో 420 రూపాయలు ఇంటి సిలిండర్ అంటే డమాస్టిక్ ఇప్పుడు బిజెపి ప్రభుత్వం వచ్చినాక 920 రూపాయలు ఇప్పుడు మళ్లీ అదనంగా 60 రూపాయలు పెంచితే రూపాలలో పెంచుతున్నారు. తగ్గిస్తే పైసల్లో తగ్గిస్తున్నారు. అని రాజనాల శ్రీహరి అన్నారు. ఒకపక్క చిరు వ్యాపారులకు పేద ప్రజలకు వ్యాపారం లేక అప్పులపై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ప్రజలు ఉన్నారు. ఈ క్రమంలో గ్యాస్ సిలిండర్ ధర పెంచడం పై ప్రజశ్రీబ ఆగ్రాహానికి గురి అయినారు. కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డ రాజనాల శ్రీహరి తక్షణ మే పెంచిన సిలిండర్ ధర ఉపసంహారించుకోవాలన్నారు. లేని పక్షంలో బిజెపి పార్టీ కార్యాలయాను ముట్టడిస్తామని, గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా మహిళా దినోత్సవం

**జనోదయ, గోదావరిఖని, మార్చ్ 7:**



స్థానిక అడ్డగుంటపల్లి శ్రీరామ విద్యా నికేతన్ హై స్కూల్లో పాఠశాల హెచ్ఎం సూర్యదేవర జ్యోతి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా నేషనల్ యూత్ ప్రాజెక్ట్ యాదవ రాజు ఆధ్వర్యంలో 200 మంది బాలికలు, టీచర్స్‌కి ఉచిత మెడికల్ క్యాంపు డాక్టర్ నారాయణ శ్రీ, డాక్టర్ అజయ్‌తో నిర్వహించారు. పాఠశాలలో మహిళలలకు, డాన్స్ ఆటల పోటీలు నిర్వహించారు. మహిళా దినోత్సవ కేకును మహిళా పేరెంట్స్ ఉపాధ్యాయులు వేరువేరుగా కట్ చేశారు. ప్రిన్సిపల్ ఎస్ జ్యోతి మాట్లాడుతూ నేటి మహిళ అన్ని రంగాలలోను అభివృద్ధి సాధిస్తూ కుటుంబం, సమాజం, దేశాభివృద్ధిలో ముందున్నప్పటికీ నీతి మహిళ పురుషుల చేతిలో అవలగా అణచివేయబడి వివక్షతకు గురవుతుండదని మహిళా సాధారికతను ప్రభుత్వం సరైన ప్రోత్సాహాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాఠశాల సి బ్బంది,మహిళ పేరెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మున్సిపల్ ఆధ్వర్యంలో

మహిళా సాధికారత తమ ప్రభుత్వ లక్ష్యమని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, ఇందిరా మహిళా శక్తి ద్వారా స్వశక్తి మహిళలకు తక్కువ వడ్డీకే రుణాలు, ఉపాధి అవకాశాలు తమ ప్రభుత్వం కల్పిస్తున్నదని అన్నారు. స్వశక్తి మహిళలతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు , సోలార్ ప్లాంట్లు , ఆర్ టి సి అద్దె బస్సులు , పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయించడానికి ఎంఎల్ఎ రాజ్ ఠాకూర్ గారి ఆధ్వర్యంలో ప్రయత్నం చేయడం జరుగుతున్నదని అన్నారు. అమృత్ మిత్ర పథకం ద్వారా మహిళలకు ఆర్థిక సహకారం అందించడానికి మున్సిపల్ కాంట్రాక్ట్ పనులు కూడా అప్పగించడం జరుగుతున్నదని అన్నారు. మెప్మా ద్వారా సభ్యులకు ఇచ్చిన ఋణంతో ఏదైనా వ్యాపారం ఆరంభించడానికి మహిళా పొదుపు సంఘాలకు సహకారం అందిస్తామని అన్నారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా ఎన్నికైన వార్డు సభ్యురాళ్ళు డివిజన్‌లో అభివృద్ధి పనులకు సంబందించి కూడా తామే ముందుండాలని అన్నారు.అన్ని సమావేశాల్లోనూ వారే పాల్గొనాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక ఉద్దేశ్యాన్ని నెరవేర్చడానికి చెత్త ఎవరూ బయట పడ వేయకుండా మునిసిపల్ వాహనాలకు అందించాలని ఇంటింటా అవగాహన కల్పించాలని కోరారు.కాగా ఈ సంధర్భంగా మహిళా ఉద్యో గులకు, ఆర్ పి లకు వివిధ క్రీడాశీశాల్లో పోటీలు నిర్వహించారు . గెలిచిన వారికి మేయర్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు.ఉత్తమ ప్రతిభ కనబర్చిన మహిళా ఉద్యోగులకు మహిళా కార్పొరేటర్లకు, ఆర్‌పిలకు మేమెంటోతో పాటు శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేటర్లు భాగ్య లక్ష్మీ , రమా దేవి , మౌనిక,నగర పాలక సంస్థ ఎస్.ఇ . గురువీర,ఇ.ఇ.పి వి రామన్ , ఎ .ఇ . తేజస్విని, టెక్నికల్ ఆఫీసర్ సౌమ్య , మెప్మా టి.ఎం.సిమౌనిక కమ్యూనిటి ఆర్గనైజర్లు ఊర్మిళ , శ్వేత , ప్రియదర్శిని, ఆర్ పిలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత

# మనందరి బాధ్యత

## మంత్రి కొండా సురేఖ



**జనోదయ, హనుమకొండ, మార్చి 7:**

వరంగల్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం వరంగల్ జిల్లా పరిధి ఖిలా వరంగల్ మండలంలోని శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మంత్రి పాల్గొని లబ్ది దారులకు కుట్టు మిషన్లను అందజేశారు. అనంతరం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంత్రి గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలిసి జీడబ్ల్యూఎంసీ పరిధిలోని 35వ డివిజన్‌లో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను శుభ్రపరిచి పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ప్రజలు చెత్తను వేరు చేసి అందించాలనీ, పారిశుధ్యాన్ని పాటించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో నగరంలో స్వచ్ఛత కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వ హించాలని తెలిపారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లం పద్మ, ముష్క మల్ల అరుణ, గుండు చందన, పోశాల పద్మ,సోమిశెట్టి ప్రవీణ్ కుమార్ ,డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకోవాలి**

**-కాశీబుగ్గలో కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) మార్చి 07**

అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం వరంగల్ కాశిబుగ్గ 20 డివిజన్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు మంత్రి కొండా సురేఖ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాశిబుగ్గ 20 డివిజన్ కు చెందిన క్యాతం రవీందర్ మంత్రి కొండా సురేఖ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాశిబుగ్గ జంక్షన్ నుండి తిలక్ రోడ్డు కెవిఎస్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ క్యాతం రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం కేవీఎస్ ఫంక్షన్ హాల్ లో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలో చేరికలకు సంబంధించిన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఖ్యాతం రవీందర్ కు పార్టీ కండువా కప్పి మంత్రి కొండా సురేఖ పార్టీలోకి ఆహ్వానించారు. క్యాతం రవీందర్‌తో పాటు వందలాదిమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోపరుచుకున్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయనున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి తన దృష్టికి తీసుకు రావాలన్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి రవీందర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్ రాజ్, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు ఓని భాస్కర్, దాసరి రాజేష్, కుసుమ సతీష్, నమిండ్ల లావణ్య, రాజమణి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తునికి కలలో లక్ష్మీ నరసింహ స్వామి ప్రత్యక్షం

## బుగ్గ పరిసరాల్లో ప్రత్యేక మహిమలు
## అంగరంగ వైభవంగా భక్తుల పూజలు

**జనోదయ : బెల్లంపల్లి**

బెల్లంపల్లి బుగ్గ అటవీ ప్రాంతం సమీపంలోని బుగ్గ గూడెం,కరిశల ఘట్టం ప్రాంతంలో నెలకొన్న మహిమ గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి కి బుగ్గ గూడెం గ్రామానికి చెందిన గుండా గణపతి, గుండా పోసక్క దంపతులతో పాటు తాండూర్ మండలానికి చెందిన మాజీ ఎంపీపీ మాసాడి శ్రీదేవి శ్రీరాములు, అభినవ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అభినవ సంతోష్ కుమార్ దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే బుగ్గ గూడెం గ్రామానికి చెందిన గుండా గణపతి కి రెండేళ్లుగా లక్ష్మీనరసింహస్వామి కలలో కనిపిస్తూ తన ను బుగ్గ ప్రాంతంలో కొలువై ఉన్నట్లు సంకేతాలిస్తున్నారు.ఈ నేపథ్యంలో గత కొంతకాలంగా గణపతి దంపతులు తన పత్తి చేనులో స్వామివారికి మొక్కులు చెల్లిస్తున్నారు.ఈ క్రమంలో శుక్రవారం స్వామివారికి అర్చకులు సమక్షంలో పూజలు నిర్వహించేందుకు చేనులో బిందెతో నీళ్లు పోసి పూజలు నిర్వహించేందుకు సిద్ధమవుతుండగా ఒక్కసారిగా నీళ్ల ప్రవాహం ఉవ్వెత్తున ఉబికి వస్తూ మహిమ చూపింది.దీంతో ఈ ప్రాంతంలో స్వామి వారి అనుగ్రహం ఉందని భావించి శనివారం తన కుటుంబ సభ్యులతో అక్కడే చలువ పందిరి వేసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి చిత్రపటానికి అర్చకులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు స్వామి వారి పేరిట అన్నదానం చేపట్టారు. ఈ విషయం శనివారం రాత్రి వరకు దావానలం లా వ్యాపించింది.





# నవవధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత



**మార్కుక్, జనోదయ :**

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన నారని నర్సమ్మ శరదయ్య కుమార్తె సుప్రియ వివాహానికి బిఆర్ఎస్ పామట్టెలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల మహేష్, యూత్ అధ్యక్షులు బోయిని మురళి,వార్డ్ సభ్యులు, బోయిని మల్లేష్, దండు కరుణాకర్, లక్ష్మీ కరుణాకర్, నీరుడి రాజు,మన్నే నరేష్,మల్లేష్, వెంకటేష్,కనకయ్య,ఆంజనేయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను
# సందర్శించిన ఎంపీడీవో



**జనోదయ: రామగుండం రూరల్ :** పెద్దపల్లి జిల్లా ఎల్లంపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా మండల ప్రజా పరిషత్ అధికారి గాంభీరావుపేట తిరుపతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించి విద్యార్థులు అన్ని రంగాల్లో వారిని తీర్చిదిద్దాలన్నారు. నిత్యవసర వసతులు , భోజన వసతులు సరిగ్గా కల్పిస్తున్నారా లేదా అని పాఠశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ బైరి వేణుమాధవ్,సర్పంచ్ ఆరు ముళ్ళ మాధవి- మల్లేష్, పాఠశాల ప్రిన్సిపాల్ కల్పన, పంచాయతీ కార్యదర్శి సాగర్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక శారీరక ఉత్తేజం

## ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి

**జనోదయ : డి హీరేహాళ్**

విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ఉండాలంటే విద్యార్థులు చదువుతోపాటు క్రీడలను కూడా అలవర్చుకోవాలని తద్వారా ఈ క్రీడలతోనే మానసిక ఉత్తేజం శారీరక మరియు మానసిక ధృఢత్వానికి దోహద పడుతుందని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు మండల కేంద్రంలో ఉన్నటువంటి జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ పాఠశాల నందు విద్యార్థినులతో కలిసి ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా మహిళలు సమాజంలో ఎదురయ్యేటువంటి మానసిక శారీరక ఒడిదుడుకులను ఎలా ఎదుర్కోవాలో క్షుణ్ణంగా వివరించడం జరిగినది సమాజంలో పేదరికం పాల ద్రోలాలంటే అది కేవలం చదువు ద్వారా సాధ్యమవుతుందని కావున ప్రతి ఒక్క విద్యార్థులు చదువు పట్ల అంకిత భావంతో ఎదిగి ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం విద్యార్థులలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించే ప్రక్రియలో భాగంగా క్రీడా సామాగ్రిని తన సొంత నిధులతో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి విద్యార్థులకు అందించడం జరిగినది ఈ సందర్భంగా కాసేపు విద్యార్థులతో షటిల్, ఇతర క్రీడలను ఆడారు ఈ సందర్భంగా విద్యార్థులు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## గ్రామాలకు 21.04 కోట్ల
# ఆర్థిక సంఘం నిధులు విడుదల

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**జనోదయ : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో ఉన్న 13 గ్రామీణ మండలాల పరిధిలో ఉన్న గ్రామాలకు 2023-24, 2024-25 సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు 13 జనవరి 2026,17 ఫిబ్రవరి 2026,26 ఫిబ్రవరి 2026 తేదీలలో మూడు విడతల్లో మొత్తం ఇప్పటి వరకు దాదాపు 21 కోట్ల 4 లక్షల రూపాయలు విడుదల కావడం జరిగిందని, ఇందులో అన్ టైడ్ గ్రాంట్ 5 కోట్ల 73 లక్షలు,టైడ్ గ్రాండ్ 15 కోట్ల 31 లక్షలు ఉన్నాయని తెలిపారు.అన్ టైడ్ గ్రాంట్ నిధులతో సంబంధిత కరెంట్ బిల్లుల చెల్లింపు,జీతాల చెల్లింపు,ఇతర కార్యాలయ ఖర్చులు ఉంటాయని,టైడ్ గ్రాంట్ నిధులతో అభివృద్ధి పనులకు సంబంధించి వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా శ్రీ పెద్దమ్మ బోనాల పండుగ

## వైభవంగా శ్రీ పెద్దమ్మ కళ్యాణ మహోత్సవం

**జనోదయ : చందుర్తి**

చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ పెద్దమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ కులస్తుల ముత్తైదువులు ఇంటికో బోనం వండి అలంకరించి డప్పుల వాయిద్యాలతో బైండ్ల కళాకారుల మంత్రోచ్ఛరణలు, దండకాలు, నృత్యాలతో బయలుదేరి ఊరు నడిబొడ్డున గావు పెట్టి శ్రీ పెద్దమ్మ దేవాలయానికి వెళ్లారు.శ్రీ పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ దేవతల పూజారులు గొట్టె రామకృష్ణ,మనోహర్,కళాకారుల బృందం ఆధ్వర్యంలో వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణం అనంతరం ఆలయం ముందు గావు పెట్టి దోశం లేకుండా ప్రతి కార్యక్రమం నిర్వహించారు.









## రైతు సమస్యల పరిష్కారం కోసం

# నిధులు మంజూరు చేయండి

ధాన్యం నిలువ కోసం

రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు

జనోదయ : డి హీరేహాళ్



రైతులు తాము పండించిన పంటను నిల్వ చేసుకోవడం కోసం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాగే రైతుల మౌలిక వసతుల సమస్య కూడా ఉన్నందున వెంటనే ప్రభుత్వం ద్వారా రైతుల సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చం నాయుడు ను కోరడమైనది ఈ సందర్భంగా అమరావతిలోని మంత్రి క్యాంప్ కార్యాలయం నందు రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మంత్రి అచ్చం నాయుడు ను కలవడం జరిగినది రాయదుర్గం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు అలాగే కనేకల్లు సబ్ మార్కెట్ యార్డ్ నందు గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో రైతులు తాము పండించిన పంటల నిల్వ కేంద్రాలను కోల్డ్ స్టోరేజ్ లను నిర్మించడం కోసం తలపెట్టిందని కానీ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఆ పనులు అర్ధాంతరంగా ఆగిపోవడం జరిగినదని అన్నారు తిరిగి కూటమి ప్రభుత్వం లోనే రైతుల సంక్షేమం కొనసాగుతుందని ప్రజలు నమ్ముతున్నారు కావున ఈ రెండు ప్రదేశాలలో అర్ధాంతరంగా ఆగిపోయినటువంటి కోల్డ్ స్టోరేజ్ నిర్మాణ పనులను చేపట్టి పూర్తి చేసేందుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు కావున రాయదుర్గం నోటిఫైడ్ మార్కెట్ యార్డ్ నందు కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం కొరకు 4 కోట్ల రూపాయలు అలాగే కనేకల్లు మార్కెట్ సబ్ మార్కెట్ యార్డ్ నందు గోదాముల నిర్మాణం కొరకు 2.5 కోట్ల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కోరారు ఎందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి అచ్చం నాయుడు నిధులు మంజూరుకు వెంటనే ఆమోదం తెలిపినట్లు ఎమ్మెల్యే ప్రభుత్వ కాలువ శ్రీనివాసులు తెలియజేశారు.

## బీఎస్పీ జిల్లా కమిటీ ఎన్నిక



జనోదయ : మందమర్రి

బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ ఆదిలాబాద్ జోన్ ఇంచార్జ్ కాదాసీ రవీందర్, జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ లు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రం మంచిర్యాల పట్టణంలోని చార్వాక ఈఎన్టి ట్రస్ట్ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో,జిల్లా కమిటీని ఎన్నుకొని, నియమాక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడారు. జిల్లా అధ్యక్షులుగా ముల్కల్ల రాజేంద్రప్రసాద్,ఉపాధ్యక్షులుగా బోయినపల్లి సంతోష్ కుమార్, కోశాధికారిగా ఉప్పరి సాగర్,కార్యదర్శిగా రాచర్ల సురేష్, ఈసీ సభ్యులుగా ఎండి మతిన్ ఖాన్, శెట్టి ప్రవళికలను ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇంచార్జ్‌లు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బా బు, బాంసెప్ జిల్లా కన్వీనర్ శెట్టి శంకరయ్య, నాయకులు సిరికొండ బోస్,గాజుల శంకర్,రహీం బాబా, దుర్గం గంగారం,మడిపల్లి రాములు,కృష్ణ, శ్రీనివాస్,మహిళా నాయకురాలు కాదాసి భాగ్యలక్ష్మి, ముల్కల్ల లక్ష్మీలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ మహిళ పురస్కారాలు ప్రదానం

జనోదయ : శేరిలింగంపల్లి





శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. చందానగర్‌లోని ఎస్.ఎన్.రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ (శ్రీదేవి థియేటర్ సమీపంలో) లో జరిగిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి,సునీత లక్ష్మారెడ్డి,పాల్గొన్నారు. అలాగే పలువురు, పార్టీ నాయకులు కార్యక్రమానికి హాజరై మహిళలకు అభినందనలు తెలిపారు. సమాజ అభివృద్ధిలో విశేష కృషి చేసిన మహిళలకు రాష్ట్ర ఉత్తమ మహిళ పురస్కారాలను కేటీఆర్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని, సమాజ నిర్మాణంలో వారి పాత్ర కీలకమని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం చందానగర్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కేటీఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ గచ్చిబౌలి కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, అమీన్ పూర్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సురేష్, వాల హరీష్ రావు,మారబోయినా రవి యాదవ్,నరేందర్ యాదవ్,శ్రీకాంత్,గోపరాజు శ్రీనివాస్ రావు,కలిదిండి రోజా,తౌటి రెడ్డి సంతోష్ రెడ్డి, సంగారెడ్డి,జనార్ధన్ గౌడ్, కె.ఎన్.రాములు,గడ్డం శ్రీనివాస్,ఆర్ అనిత,మాబు మోహన్ మల్లేష్, కార్యకర్తలు ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామికి

## ప్రత్యేక పూజలు



జనోదయ:వేములవాడ

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శివకళ్యాణ మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మహోత్సవాల్లో భాగంగా మూడో రోజు శనివారం ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య మండప ఆరాధన, ఆవాహిత హోమం, ఔపాసనం, బలిహరణం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి సమయంలో సదస్యం, ఔపాసనం, బలిహరణం కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# సమాజాభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర

మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు

జనోదయ : మందమర్రి

మహిళల తోనే సమాజాబివృద్ధి సాధ్యమని, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకొని శనివారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మెప్మా సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ మహిళా సిబ్బందితో కలిసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ సాధనాలకు గుర్తింపుగా నేడు ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. 1975 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి మహిళా సంవత్సరంగా ప్రకటించి నాటి నుండి ప్రతి సం,, మార్చి 8న మహిళా దినోత్సవాన్ని నిర్వహించ డం జరుగు తుందని వివరించారు. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించ డం, మహిళలను గౌరవించడం, మహిళా హక్కులపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ సందర్భంగా దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చేసిన సేవలను గుర్తు చేశారు. మహిళల, అట్టడుగు వర్గాల విద్య కోసం ఆమె ఎంతగానో కృషి చేశారని, సమాజంలో ఎన్నో అవమానాలు ఎదురైనా, వెనకడుగు వేయకుండా, మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, మేనేజర్ టి రాజేశ్వరి, సీనియర్



అసిస్టెంట్లు ఏ రాణి, ఈ రాజేశ్వరి, మహిళా వార్డు అధికారులు, ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ నీరజ, ఇంచార్జ్ టిఎంసి రఘురాం, మెప్మా రిసోర్స్ పర్సన్లు, మహిళలు పాల్గొ న్నారు.

జనోదయ



# సైబరాబాద్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





**జనోదయ : శేరిలింగంపల్లి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిదిగా జీహెచ్ఎంసీ కమిషనర్ సృజన హాజరుకాగా, గౌరవ అతిథులుగా 'సేవ్' ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు విజయ్ రామ్, ప్రముఖ పోషకాహార నిపుణులు, మనస్తత్వవేత్త డాక్టర్ నిదా ఫాతిమా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.ఎం.రమేష్,వివిధ విభాగాల డీసీపీలు, పోలీస్ అధికారులు, మినిస్టీరియల్ స్టాఫ్, జీహెచ్ఎంసీ అధికారులు, రైతులు మరియు వివిధ రంగాలకు చెందిన మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.'గివ్ టూ గైన్' థీమ్ తో ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. మహిళా శక్తిని గౌరవించడం, సమాజంలో వారి పాత్రను గుర్తించడం,ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది.సమాజంలో సానుకూల మార్పులకు మహిళా సాధికారత ఎంతో కీలకమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.

**లక్ష్యసాధనకు క్రమశిక్షణే మార్గం.. సీఎంసీ కమీషనర్ సృజన**

ఏ రంగంలోనైనా రాణించాలంటే క్రమశిక్షణ, స్పష్టమైన లక్ష్యం మరియు నిరంతర కృషి అవసరమని సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సృజన అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచే సమాజానికి సేవ చేయాలనే తపన తనలో ఉండేదని, తన తండ్రి బాలరామయ్య గారి స్ఫూర్తితోనే సివిల్ సర్వీసెస్ వైపు అడుగులు వేసినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుండి పొలిటికల్ సైన్స్ లో మాస్టర్స్ పూర్తి చేసిన తాను, క్రమబద్ధమైన ప్రణాళికతో చదివి యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో దేశవ్యాప్తంగా 44 వ ర్యాంక్ సాధించినట్లు వివరించారు. యువత తమపై తాము నమ్మకం ఉంచి, కష్టపడి చదివితే ఎలాంటి కఠినమైన లక్ష్యనైనా సులభంగా సాధించవచ్చని ఆమె ఈ సందర్భంగా సూచించారు.

**రసాయన రహిత సాగుతోనే ఆరోగ్యం**

రసాయనాలపై ఆధారపడిన వ్యవసాయం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని 'సేవ్' ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు విజయ రామ్ అన్నారు. పాతకాలపు సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారానే భూమిని కాపాడుకుంటూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందవచ్చని సూచించారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ రూపొందించిన సహజ సిద్ధమైన విధానాలను పాటిస్తే.. రైతులు అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని వివరించారు.ముఖ్యంగా కులాకర్ వంటి సంప్రదాయ బియ్యం రకాల్లో అధిక పోషక విలువలు ఉంటాయని, ఇవి శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ప్రజలందరూ రసాయన రహిత ఆహారాన్ని తీసుకోవాలని, రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా, సహజ వ్యవసాయంపై ఆసక్తి ఉన్న రైతులకు, ప్రజలకు హైదరాబాద్‌లో ఏడాది పొడవునా ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. మహిళల ఆరోగ్యం,భద్రత,విద్య,ఆర్థిక స్వాలంబన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**శారీరక, మానసిక సమతుల్యతతో సంపూర్ణ ఆరోగ్యం: డాక్టర్ నిదా ఫాతిమా**

ప్రముఖ పోషకాహార నిపుణులు, మనస్తత్వవేత్త డాక్టర్ నిదా ఫాతిమా మాట్లాడుతూ, ఆరోగ్యం అంటే కేవలం మనం తీసుకునే పోషకాహారం మాత్రమే కాదని, మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. మనం తీసుకునే ఆహారం కేవలం శారీరక శక్తికే కాకుండా, మన ఆలోచనలను మరియు ఒత్తిడిని నియంత్రించే మెదడు పనితీరును కూడా ప్రభావితం చేస్తుందని ఆమె వివరించారు. పోషక విలువలున్న ఆహారమే మానసిక ప్రశాంతతకు పునాది అని, ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడిని అధిగమించడానికి పోషణ, మనస్తత్వ శాస్త్రం రెండూ సమన్వయంతో ఉండాలని ఆమె పేర్కొన్నారు.ఫుడ్స్ అండ్ న్యూట్రిషన్‌లో పరిశోధనలు చేసిన డాక్టర్ నిదా, సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో ఆహారపు అలవాట్లపై అవగాహన పెంచుకోవడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను ఎలా అడ్డుకోవచ్చో వివరించారు. ప్రస్తుతం తాను నిర్వహిస్తున్న 'చీఖీస న్యూట్రిషన్ అండ్ బియాండ్' సంస్థ ద్వారా ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఆరోగ్యకరమైన జీవనశైలిని ఎలా అలవర్చుకోవాలో మార్గనిర్దేశం చేస్తున్నట్లు ఆమె తెలిపారు.చైల్డ్ అండ్ అడోలెసెంట్ సైకియాట్రిస్ట్ కన్సల్టెంట్ హరిణి మాట్లాడుతూ..పిల్లలు కౌమారదశలో ఉన్నవారి మానసిక ఆరోగ్యం,వారి వికాసం కోసం తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు.కార్యక్రమం ముగింపులో,విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరుస్తున్న మహిళా అధికారులను,సిబ్బందిని మరియు పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా నగర పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న మియాపూర్,పటాన్‌చెరు,నిజాంపేట్,మరియు మాదాపూర్ ప్రాంతాల మహిళా పారిశుధ్య కార్మికులను వేదికపై ప్రత్యేకంగా సన్మానించి,వారికి జ్ఞాపికలను అందజేశారు.ఈ వేడుకలో భాగంగా పలువురు నిపుణులు, కళాకారులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత ఆసక్తికరంగా మార్చారు. ఏఎస్ఐ కె. వనజ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమం అందరినీ అలరించింది. అలాగే, శ్రీలత, శ్రీకృష్ణల గీతాలాపన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**మహిళా సాధికారతకు ప్రతిబింబం ఎక్స్ పో..**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎక్స్ పో సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ ప్రదర్శనలో మహిళలకు సంబంధించిన రకరకాల దుస్తులు, చేనేత వస్త్రాలు, అలంకరణ వస్తువులు మరియు పోషక విలువలున్న ఆహార పదార్థాల స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోలీసుల ఆరోగ్య సంరక్షణ కోసం తృణ ధాన్యాలు,ఆర్గానిక్ ఉత్పత్తులు, పోలీసు సిబ్బంది,వారి కుటుంబ సభ్యుల కోసం పలు రకాల గృహోపకరణాలను ఇక్కడ ఏర్పాటు చేశారు.ఈ ప్రదర్శన పట్ల పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు మరియు సందర్శకులు విశేష ఆసక్తి కనబర్చారు.

**స్టాల్స్ బాగున్నాయి : నాగరాజు,ఏఆర్ పీసీ**

ఈరోజు ఏర్పాటు చేసిన స్టాల్స్ బాగున్నాయి.అన్ని రకాల వస్తువులు ఒకే వద్ద దొరుకుతున్నాయి.

**ముఖ్యంగా ఆర్గానిక్ ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు నాకు నచ్చాయి.**

**సౌందర్య, ఆర్ఎస్ఐ**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు సైబరాబాద్ సీపీ ఆఫీస్ పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా మహిళలకు సంబంధించిన ఉత్పత్తులు, జ్యువెలరీ బాగున్నాయి.

ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్.కోటి రెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ సిహెచ్.శ్రీనివాస్,అడ్మిన్ డీసీపీ టి.అన్నపూర్ణ,క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి,స్పెషల్ బ్రాంచ్ డీసీపీ వై.వి.ఎస్.సుధీంద్ర,డబ్ల్యూ అండ్ సీఎస్‌డబ్ల్యూ డీసీపీ సృజన కరణం,సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయి మనోహర్,ట్రాఫిక్-I డీసీపీ రంజన్ రతన్ కుమార్,ట్రాఫిక్-II డీసీపీ ఎస్. శేషాద్రిని రెడ్డి,ఏడీసీపీలు,పోలీస్ అధికారులు,సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208. RNI No - APTEL/2022/81596 .. Cell No - 8074124190 .... Printed At SUNDAY PRINTING PRESS,Rangareddy, Hyderabad - 500072 ..Cell No - 7386045673